# దళితులు బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి

అంతర్గాం, నవంబర్ 17: తెలంగాణలోనే దళితులకు ఆర్థిక భరోసా లభించిందని జిల్లా అధ్యక్షుడు చిలుకప్రసాద్ అన్నారు. దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అంతర్గాం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఏనాడూ దళితులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కేవలం దళితుల ఓటు బ్యాంకు కోసం ప్రేమ చూపిస్తున్నారని, ఎప్పటికప్పుడు దళితులను అణదొక్కడానికి ప్రయత్నిస్తున్నదనని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ అనతి కాలంలోనే దళితుల సంక్షేమం కోసం దళితబంధు లాంటి మహత్తర పథకాన్ని అమలు చేసి దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నదని కొనియాడారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలందరూ అండగా నిలబడి కారుగుర్తు ఓటువేయాలని అభ్యర్థించారు. రామగుండంలో బీఆర్ఎస్ అభ్యర్థి చందర్‌ను భారీ మోజారిటీతో గెలిపించాలన్నారు. ఇక్కడ సంస్థ ప్రతినిధులు కనబడ ఎహరి, కనుకుంట్ల రమేశ్, మామిడిపల్లి శ్రీనివాస్, రోడ్డ సంపత్, మాతంగి శివరాజు ఉన్నారు.



ఫ్లాగ్‌మార్చ్‌లో ఏసీపీ, సీఐలు

# 'ఖని'లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 17: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో ఎలాంటి భయాందోళన లేకుండా తాముఉన్నామంటూ శుక్రవారం గోదావఖని ఏసీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఇక్కడ గోదావరిఖని, వన్‌టౌన్, టూటౌన్, రామగుండం సీఐలు ప్రమోద్‌రావు, సూరం వేణుగోపాల్, చంద్రశేఖర్‌గౌడ్, ఎస్ఐలు ఉన్నారు.

# గని కార్మికులపై కేసీఆర్‌కు ఎనలేని ప్రేమ

- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 17 : సింగరేణి బొగ్గు కార్మికులపై కేసీఆర్‌కు ఎనలేని ప్రేమ ఉంటుందని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం రాత్రి ఆర్జీ–2 ఏరియా టీబీజీకేఎస్ జనరల్ బాడీ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, టీబీజేకేఎస్ అధ్యక్షుడు బీ వెంకట్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్ల య్య, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డిలతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి బొగ్గు కార్మికులు చేసిన ఉద్యమంతోనే నాడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తలొగ్గి రాష్ట్రాన్ని ప్రకటించిన విషయాన్ని కేసీఆర్ ఇప్పటికే గుర్తు చేస్తూనే ఉంటారన్నారు. అలాంటి ఉద్యమ స్ఫూర్తి దాతలైన బొగ్గు కార్మికులకు అడగకుండానే సీఎం కేసీఆర్ అనేక హక్కులు అమలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర సాధన పోరాటంలో గుర్తింపుగా బొగ్గు కార్మికులు తెలంగాణ ఇంక్రిమెంటు ఇచ్చి గౌరవించిన ఘనత కేసీఆర్‌దేనని కొనియాడారు. సమైక్య పాలనలో భాగస్వాములైన కాంగ్రెస్, అనుబంధ కార్మిక సంఘం సింగరేణిని ప్రైవేటుపరం చేసి మూసివేసే కుట్రలకు పాల్పడుతూ, వారసత్వ ఉద్యోగాలను రద్దు చేసి కార్మిక కుటుంబాల్లో చీకటిని నింపిందని మండిపడ్డారు. కార్మికులకు ఇచ్చిన మాట మేరకు కారుణ్య నియమా కాలను అమలు చేశారన్నారు. కేసీఆర్ అధికారంలోనే ఉంటేనే సింగరేణికి భవిష్యత్ ఉంటుందన్నారు. కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుని రుణం తీర్చుకోవా ల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ చెప్పే మాయమాటలను తిప్పి కొడుతూ కార్మిక వర్గాన్ని చైతన్యపరచవలసిన బాధ్యత యూనియన్ నాయకులపై ఉంద న్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తు ఓటేసి రామగుండంలో గులాబీ జెండా ఎగుర వేయ డంతో పాటు కేసీఆర్‌ని హ్యాట్రిక్ సీఎంగా చేసుకోవడం మనందరి బాధ్యత అన్నారు. డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించి కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యద టర్శి మూల విజయారెడ్డి, మాదాసు రామూర్తి, కార్పొరేటర్లు సాగంటి శంకర్, బాదే అంజలీదేవీ, మందల కిషన్‌రెడ్డి, తాళ్ల అమృత రాజయ్య, చెరుకు ప్రభాకర్ రెడ్డి, దేవ వెంకటేశం, కొంగర రవీందర్, మల్లికార్జున్, నాచగోని దశరథమ్‌గౌడ్, ఆకుల రాజిరెడ్డి, ముస్కుల అనిల్ రెడ్డి, ధరణి మల్లేశ్వర్‌రావు, బేతి చంద్రయ్య, కర్క శ్రీనివాస్ రెడ్డి, నాగమణి, ముద్దసాని సంధ్యారెడ్డి పాల్గొన్నారు.



హాజరైన కార్యకర్తలు

# 'కోరుకంటి'కి మద్దతుగా ప్రచారం

- బీఆర్ఎస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ
- 18వ వార్డులో చందర్‌కు మద్దతుగా తీర్మానం



ఫర్టిలైజర్‌సిటీ : ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 17: బీఆర్ఎస్ రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్‌కు మద్దతుగా గులాబీ పార్టీ నాయకులు శుక్రవారం ప్రచారం చేవారు. 39వ డివిజన్‌లో శుక్రవారం డివిజన్ అధ్యక్షుడు నల్లాల ప్రణీత్ బాబు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇక్కడ ఎల్కలపల్లి మాజీ ఉప సర్పంచ్ చిలుముల నాగరాజు, నీలి రాజ్‌కుమార్, మేకల మల్లేశ్, కంకణాల దేవేందర్, సురేశ్, శ్రీనివాస్, శ్రీకాంత్, కిరణ్, అమీర్ మాలతి, సీత, శాంత, శ్రీకర్, సంతోష్ ఉన్నారు.

**బీఆర్ఎస్ లీగల్ సెల్ బైక్‌ర్యాలీ**

కోరుకంటి చందర్‌కు మద్దతుగా గోదావరిఖనిలో బీఆర్ఎస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. మున్సిఫ్ కోర్టు నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన చౌరస్తా మీదుగా ఫంక్లయిన్‌చౌరస్తా, రమేశ్‌నగర్, కళ్యాణ్ నగర్, లక్ష్మీనగర్, వీకే రెడ్డి చౌరస్తా, రాజేశ్ టాకీస్ నుంచి మున్సిపల్ కార్యాలయానికకి చేరింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తిరిగి ఎఫ్‌సీఐ ఎక్స్‌రోడ్‌వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడారు. నాటి సమైక్య పాలనలో అణిచివేతకు గురైన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ఈ ఎన్నికల్లో రామగుండం అభ్యర్థి చందర్‌ను అధిక మోజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు జవ్వాజి శ్రీనివాస్, దామోదర్, ఎరుకల ప్రదీప్‌కుమార్, ముచ్చకుర్తి కుమార్, కొప్పుల నరేశ్, ఏంచర్ల మహేశ్, బాస అనురాధ, చెలికల పద్మజ, బోయిన శ్రీనివాస్, ఇరుగురాల మహేందర్, పులిపాక ప్రవీణ్‌కుమార్, రాజ్‌కుమార్, మెండె శ్రీధర్ ఉన్నారు.

**బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం**

కోల్‌సిటీ, నవంబర్ 17: 45వ డివిజన్ పరిధిలోని చంద్రశేఖర్ నగర్‌లో శుక్రవారం కార్పొరేటర్ కొమ్ము వేణు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ముందుగా ఆ డివిజన్‌లోని హనుమాన్ దేవాలయంలో బీఆర్ఎస్ మేనిఫెస్టోకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గడప గడపకూప వెళ్లి మేనిఫెస్టోలోని కొత్త పథకాల ఆవశ్యకతపై ప్రజలకు వివరించారు. ఈనెల 30న బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

**18వ డివిజన్‌లో చందర్‌కు మద్దతుగా తీర్మానం**

యైటింక్లయిన్ కాలనీ, నవంబర్ 17 : కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్‌లో శుక్రవారం రాత్రి బస్తీవాసులు కారు గుర్తు ఓటు వేసి కోరుకంటి చందర్‌ను గెలిపించుకుంటామని తీర్మానం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలతో తమకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. తమనుఅక్కున చేర్చుకుంటున్న కేసీఆర్ రుణం తీర్చుకునేందుకు ప్రస్తుత ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి చందర్‌ను గెలిపించుకుంటామని కేసీఆర్ రుణం తీర్చుకుంటామని బస్తీ మహిళలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్పొరేటర్లు సాగంటి శంకర్, బాదే అంజలీదేవీ, పార్టీ అధ్యక్షుడు మేడి సదానందం, నల్ల మధుకర్ రెడ్డి, పులి రాకేష్, కుమార్‌నాయక్, గూడెల్లి రాంచందర్, వలీయోద్దీన్, దాసరి బాలరాజు పాల్గొన్నారు.



ఫర్టిలైజర్‌సిటీ : బైక్‌ర్యాలీలో లీగల్ సెల్ నాయకులు



కోల్‌సిటీ : హనుమాన్ ఆలయంలో మేనిఫెస్టోకు పూజలు చేస్తున్న కార్పొరేటర్ కొమ్ము వేణు



యైటింక్లయిన్ కాలనీ : మాట్లాడుతున్న కార్పొరేటర్లు